విలేకరులు కావలెను
పవర్ జాతీయ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఆసక్తి కలవారు, అనుభవం
కలవారుసంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా
ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్
90004 88885

Dr.PRK
# పవర్
పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప

రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం
రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100

సంపుటి : 01 సంచిక : 316 | శుక్రవారం 14 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4

## ఢిల్లీ పేలుళ్ల వెనుక
# అల్‌ఖైదా అనుబంధ సంస్థ
### ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, పవర్ న్యూస్



ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా అనుబంధ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ కుట్ర ఉందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించినట్లు సమాచారం. 2025 నవంబర్‌లో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తు ..మిగతా 2లో

## లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌కు
# పాక్ అండ
### పాక్‌వైపు కన్నెత్తితే భారత్ సర్వనాశనం తప్పదు
### అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రేలాపన




న్యూఢిల్లీ, పవర్ న్యూస్

పంద్రాగస్టు వేడుకలను రెండు రోజుల్లో భారత్ జరుపుకోనుంది. అలాంటి వేళ.. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కర్ ఎ తైబా చీఫ్‌పై పాకిస్థాన్ మాజీ మంత్రి, అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రశంసల వర్షం కురిపించారు. అలాగే భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు ..మిగతా 2లో



## ఇందిరమ్మ ఇళ్ల టవర్స్
# శంకుస్థాపన
### మీరు కొనుక్కున్న భూమి ఎక్కడికీ పోదు..
### నేనే రిజిస్ట్రేషన్ చేయిస్తా: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, పవర్ న్యూస్

ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలనీలో ప్రసంగిస్తూ ఇళ్ల నిర్మాణం, భూక్రమబద్ధీకరణపై ప్రజలకు హామీ ఇచ్చారు. భూమికి సంబంధించిన డబ్బులు ఏమీ తీసుకోవడం లేదని, ఇల్లు పూర్తయిన తర్వాత మాత్రమే రూ. 5 లక్షలు చెల్లించాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, రిజిస్ట్రేషన్ చార్జీలను కూడా మినహాయిస్తున్నట్లు ప్రకటించారు. 22ఏ నిబంధనల కింద ఉన్న భూములకు తనదే పూర్తి భరోసా అని, కోర్టు కేసులు ఉన్నవి మినహా మిగిలిన భూములన్నింటినీ రిజిస్ట్రేషన్ చేయిస్తానని సీఎం హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కూకట్‌పల్లిని ప్రత్యేకంగా చూసి అభివృద్ధి చేస్తానని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. పైసా ఖర్చు లేకుండా తనను ఎంపీగా గెలిపించిన కూకట్‌పల్లి ప్రజల రుణం తీర్చుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే హౌసింగ్ బోర్డు కాలనీలు నిర్మితమయ్యాయని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించిన ఆయన.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఊరవతల ఇళ్లు కట్టి ప్రజలను ఉపాధికి దూరం చేశారని ధ్వజమెత్తారు. పదేళ్ల కేసీఆర్ పాలనకు, తమ ప్రభుత్వం పూర్తి చేసిన పనులకు మధ్య ఉన్న తేడాను ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు గానూ తమ ప్రభుత్వం నెలకు రూ. 7 వేల కోట్లు వడ్డీలు కడుతోందని వెల్లడించారు. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ..మిగతా 2లో

## మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన
# ఘనత కాంగ్రెస్‌దే
### కార్యకర్తలకు సీఎం పిలుపు...
### ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్‌లా మారి ప్రజల ఓటు హక్కును కాపాడాలని విజ్ఞప్తి
### మైనార్టీల ప్రతిభా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి






హైదరాబాద్, పవర్ న్యూస్

ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ..మిగతా 2లో

## పరకాలలో సీఎం రేవంత్ రెడ్డి గారి సభను భారీ జనసమ్మోహంతో విజయవంతం చేయాలి
– డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



పరకాల, ఆగస్టు 13, పవర్ న్యూస్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, ఆగస్టు 16న పరకాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు భారీ జనసమ్మోహంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో దవాఖానలు, కాలేజీలు, పాఠశాలలు, అంతర్గత రహదారులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకత్వంలో ఈ సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.ఈ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధి పొందుతున్న ప్రతి కుటుంబం, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు మరియు పరకాల నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో సభకు తరలివచ్చి సీఎం రేవంత్ రెడ్డికి తమ మద్దతును ఘనంగా చాటాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు.పరకాలలో జరిగే ఈ సభ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు ఇచ్చే తీర్పుకు ప్రతీకగా నిలవాలి. పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడేలా, భారీ జనసమీకరణతో సభను విజయవంతం చేయాలి అని ఆయన అన్నారు.



## ప్రోటోకాల్‌ను
# తప్పక పాటించాలి
### పంద్రాగస్టు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి
### విద్యుత్, త్రాగునీరు, ఇతర సదుపాయాలు సమకూర్చాలి
### అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి
### అధికారులకు దిశానిర్దేశం చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్

హైదరాబాద్, పవర్ న్యూస్

రవాణా, ఆర్ అండ్ బి శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ పంద్రాగస్టు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం గోల్కొండ కోటలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగే ప్రాంతాన్ని గురువారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించి, ఏర్పాట్లపై దిశానిర్దేశర చేశారు. వర్షాకాలం నేపథ్యంలో కార్యక్రమంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా వాటర్‌ప్రూఫ్ షామియానాలు, వాటర్‌ప్రూఫ్ జనరేటర్, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు, బారికేడింగ్, గ్యాలరీలు, వచ్చే అతిథులు, విద్యార్థులు, ప్రజల సీటింగ్ సామర్థ్యం, సౌండ్ సిస్టమ్ తదితర ఏర్పాట్లను ఉన్నతస్థాయి అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు. కార్యక్రమ నిర్వహణలో ఎక్కడా ప్రోటోకాల్‌కు ఇబ్బంది కలగకుండా అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా స్టేజీ ఏర్పాటుతో పాటు సుందరీకరణ పనులను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నందున ..మిగతా 2లో



## ఆహార పదార్థాల
# ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే
### పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు
### మీతో కాకపోతే మేమే ఆ పని చేస్తాం...
### కేంద్రానికి సుప్రీం కోర్టు చురకలు

2

# ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే

న్యూఢిల్లీ, ఆగస్టు 13

అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్‌లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది. 'మీరు చేయలేకపోతే మేమే చేస్తాం' అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది. జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఈఃూంఐ) వ్యవహరిస్తున్న తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధిక చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వుల గురించి అవగాహన కలిగించేందుకు ప్యాకెట్‌ల ముందు భాగంలో స్పష్టమైన హెచ్చరికలు ఉండాలని పిటిషనర్



తరఫు న్యాయవాది వాదించారు. ఈ విషయంలో ఆహార పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఏఐ పరిగణనలోకి తీసుకుందన్నారు. హార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవచ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించింది.

అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందని ధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడుతుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని కోర్టు పేర్కొంది. అయితే తాము తినే ఆహారంలో ఎంత చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేసింది. హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా, వద్దా అనే తుది నిర్ణయం వినియోగదారుడిదేనని తెలిపింది. హెచ్చరిక లేబుల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణ సమయంలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# కొత్త రేషన్ కార్డుకు.. 9 రక్షణ కవచాలు

## నకిలీలకు చెక్‌పెట్టేలా సెక్యూరిటీ ఫీచర్లు

హైదరాబాద్, పవర్ న్యూస్

ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎ?స)లో రేషన్‌కార్డుల ప్రామాణికతను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. నకిలీలు, అక్రమ కాపీలకు అడ్డుకట్ట వేసేలా కొత్త ఆహార భద్రతా కార్డుల (రేషన్‌కార్డు)ను రూపొందిస్తోంది. కొత్త కార్డుల్లో 9 అధునాతన భద్రతాంశాలను పొందుపరుస్తోంది. కంటికి కనిపించని, స్పర్శ ద్వారా గుర్తించే, డిజిటల్‌గా ధ్రువీకరించే సాంకేతికతలను వాడుతోంది. కార్డు ముందు భాగంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సంతకాన్ని పొందుపరుస్తారు. కార్డు వెనుక భాగంలో తెలంగాణ ప్రభుత్వ చిహ్నంతో కూడిన సెక్యూర్ హోలోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు.




కార్డుపై 'గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అనే అక్షరాలను పైకి ఉబ్బినట్లుగా ముద్రించే రిలీఫ్ టెక్స్ట్ ఉంటుంది. చేతితో తాకి దీనిని గుర్తించవచ్చు. కార్డులో సూక్ష్మ అక్షరాలను కూడా ఉపయోగించారు. అత్యంత చిన్న అక్షరాల్లో 'గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' పదాలను పునరావృతంగా ముద్రిస్తారు. ఇవి సాధారణంగా కంటికి స్పష్టంగా కనిపించకపోయినా మాగ్నిఫికేషన్‌తో పరిశీలించవచ్చు. 'డ్యూయల్ హిడెన్ ఇమేజ్' అనే సాంకేతికతను కూడా కార్డులో వినియోగిస్తున్నారు. ఒకదానిపై మరొకటి సూపర్ ఇంపోజ్ చేసిన అక్షరాలు లేదా గుర్తులు నిర్దిష్ట కోణంలో లేదా మాగ్నిఫికేషన్‌తో పరిశీలించినప్పుడు కనిపించేలా రూపొందించారు. ఇందులో 'జీవో టీజీ ఒరిజినల్' వంటి రహస్య గుర్తులను చూపించారు. తెలంగాణ ప్రభుత్వ చిహ్నంతో వాటర్‌మార్క్‌ను కూడా కార్డుపై పొందుపరిచారు. ఈ వాటర్‌మార్క్‌ను వెలుతురుకు ఎదురుగా ఉంచినప్పుడు స్పష్టంగా కనిపిస్తుంది.

# ఇంటింటికీ వెళ్లి ఓట్ల గల్లంతును పరిశీలించండి

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం గ్రూప్‌-1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్స్‌లెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్‌-1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్‌-1 నియామకాల ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు




అమ్మారు. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్‌-1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్‌-1 రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం'అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించామని చెప్పుకొచ్చారు. ఎంతో పారదర్శకంగా గ్రూప్‌-1 పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖత్ జరీన్ కోసం నిబంధనలు పక్కనపెట్టి మరీ గ్రూప్‌-1 ఉద్యోగం ఇచ్చామని, అలాగే క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలని కోరారు. జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా తాను అందరి సహకారంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు. సర్ పేరుతో ఓట్లు తొలగించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బెంగాల్‌లో గెలిచామని, ఇక తెలంగాణనే టార్గెట్ అని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్కడ మమతా బెనర్జీ వదిలేశారేమో కానీ, ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు వదిలిపెట్టరని హెచ్చరించారు. 'గల్లీ గల్లీ తిరగండి, ఇంటింటికీ వెళ్లండి.. ప్రతీ ఒక్కరి ఓటును చెక్ చేయండి' అంటూ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్ రెడ్డిలాగా మారి ప్రజల ఓటు హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రోటోకాల్‌ను తప్పక పాటించాలి

మొదటి పేజీ తరువాయి...

ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి వాహనంలో పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఏఐ పరిగణనలోకి తీసుకుందన్నారు. హార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవచ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించింది. అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందని ధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడుతుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని కోర్టు పేర్కొంది. అయితే తాము తినే ఆహారంలో ఎంత చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేసింది. హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా, వద్దా అనే తుది నిర్ణయం వినియోగదారుడిదేనని తెలిపింది. హెచ్చరిక లేబుల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణ సమయంలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# చంచల్‌గూడ స్టీల్ బ్రిడ్జ్‌కు సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి: సీఎం రేవంత్ రెడ్డికి వీహెచ్ లేఖ

**చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు కొత్త స్టీల్ బ్రిడ్జ్**
**సంగం లక్ష్మీబాయి సేవలు చరిత్రలో మరుపురానివన్న వీహెచ్**
**మూడుసార్లు ఎంపీగా గెలిచిన తొలి మహిళగా రికార్డు సృష్టించారని కితాబు**

హైదరాబాద్, పవర్ న్యూస్



హైదరాబాద్ నగర పరిధిలోని చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు నూతనంగా నిర్మించిన స్టీల్ బ్రిడ్జ్‌కు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, విద్యావేత్త సంగం లక్ష్మీబాయి పేరుతో నామకరణం చేయాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా లేఖ రాశారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో, ఆ తర్వాత సమాజ సేవలో సంగం లక్ష్మీబాయి అందించిన నిరుపమాన సేవలు చరిత్రలో మరపురానివని వీహెచ్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ నేలకు చెందిన వీరనారిగా, నిజాం నిరంకుశత్వానికి, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే కాకుండా, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష కూడా అనుభవించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా అల్వాల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ఉప విద్యామంత్రిగా సేవలు అందించారని, మెదక్ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు ఎంపీగా గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన తొలి మహిళగా రికార్డు సృష్టించారని వివరించారు. సైదాబాద్‌లో 'ఇందిరా సేవా సదన్' నెలకొల్పి వేలాది మంది పేద బాలికలకు ఆశ్రయం, విద్య అందించిన మహోన్నత వ్యక్తి ఆమె అని తెలిపారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ ఉన్నందున, గతంలో విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన సంగం లక్ష్మీబాయి పేరును చంచల్‌గూడ - సంతోష్‌నగర్ స్టీల్ బ్రిడ్జ్‌కు నామకరణం చేస్తే ప్రజామోదం లభించడంతో పాటు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని వీహెచ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజ్ఞప్తిపై తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎంను కోరారు.



# ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరలు, సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు పాలనా సేవలు ఇబ్బంది లేకుండా మూడు భాగాలుగా విభజించామని చెప్పారు. సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఎలాంటి ఒడుదొడుకులు ఎదురైనా ఎదుర్కొంటానని, ప్రజలు అండగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా అనుబంధ సంస్థ

మొదటి పేజీ తరువాయి...

నేపథ్యంలో ఈ అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అల్‌ఖైదా ప్రాంతీయ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఉగ్రవాద సంస్థగా నివేదిక పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల నుంచి మద్దతు, ఆశ్రయం లభిస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి నివేదికలో ప్రస్తావించినట్లు సమాచారం. దీంతో పలు ప్రాంతాల్లో అల్‌ఖైదా నెట్‌వర్క్ మరోసారి బలపడుతున్నదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భారత్ సహా ఆయా దేశాల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు అల్‌ఖైదా ముప్పుగా మారే అవకాశం ఉందని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. 2025 నవంబర్‌లో ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన కుట్ర, ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి నివేదికలోని అంశాలు కీలకంగా మారాయి. అల్‌ఖైదా తన కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రాంతీయ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల మద్దతుతో పలు ప్రాంతాల్లో సురక్షిత స్థావరాలు లభిస్తున్నాయనే ఆరోపణలు కూడా ఈ నివేదికతో మరోసారి చర్చకు వచ్చాయి. ఉగ్రవాద సంస్థల కదలికలను నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఢిల్లీ పేలుళ్ల కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే కొద్దీ ఈ అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌కు పాక్ అండ

మొదటి పేజీ తరువాయి...

చేశారు. లష్కర్ ఎ తైబా చీఫ్ హఫీజ్ సయీద్‌కు తాను సేవకుడిని ఆయన ప్రకటించారు. హఫీజ్ సయీద్ వెంట పాకిస్థాన్‌తోపాటు తాము ఉన్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. పాకిస్థాన్ వైపు కనీసం కన్నెత్తి చూస్తే భారత్‌ను అల్లా నాశనం చేస్తారని హెచ్చరించారు. ఆ దేశంలో పక్షుల కిలకిలారావాలు వినపడవని అన్నారు. దేవాలయాల్లో గుడి గంటలు కూడా మోగవని తీవ్ర స్వరంతో పాక్ మాజీ మంత్రి పేర్కొన్నారు. భారత్‌లో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఏం జరగదని ఆయన అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు తన ఫోన్‌లో హఫీజ్ సయీద్ ఫోన్ నెంబర్‌ను అధికారులు గుర్తించారని చెప్పారు. దీంతో ఆ దేశం నుంచి తనను బహిష్కరించారని ఈ సందర్భంగా పాక్ మాజీ మంత్రి షేక్ రషీద్ అహ్మద్ గుర్తు చేసుకున్నారు. బహిరంగ సభలో షేక్ రషీద్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియో వైరల్ అవుతోంది. లష్కర్ ఎ తైబా సీనియర్ కమాండర్, పాకిస్థాన్ మార్కజీ ముస్లిం లీగ్ అధ్యక్షుడు ఖాలీద్ మసూద్ సంధుతోపాటు ఆ సంస్థ కేంద్ర సలహా కమిటీ సభ్యుడు ఖారీ మొహమ్మద్ యాకూబ్ షేక్ సమక్షంలో పాక్ మాజీ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు షేక్ రషీద్ అహ్మద్ ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. 2020 నుంచి 2022 వరకు ఇమ్రాన్ క్యాబినెట్‌లో దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రిగా పని చేశారు. అవామీ ముస్లిం లీగ్‌ను షేక్ రషీద్ స్థాపించారు.




# ఇసిఐ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

హైదరాబాద్, పవర్ న్యూస్

దరఖాస్తు తిరస్కరణ పేరుతో రూ.5లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వాట్సాప్ లింక్ ద్వారా దరఖాస్తు నింపాలని కోరుతున్నారని తెలిపారు. బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లను సైబర్ నేరగాళ్లు అడుగుతున్నారని సీఈవో తెలిపారు. ఇలాంటి మెసేజ్‌లు ఇఅఎ, తెలంగాణ అక్ష కార్యాలయం నుంచి రావని స్పష్టం చేశారు. ఫేక్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించొద్దని సూచించారు. మోసపూరిత సందేశాలు వస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

# రైతుల పంటలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత



## స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘన్‌పూర్ / పవర్ దినపత్రిక:**
రైతుల పంటలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ నుండి కూడా సాగు నీరు విడుదల చేయలేదని, ఒక్క దేవాదుల ఎత్తిపోతల పథకం నుండి మాత్రమే సాగు నీరు విడుదల చేస్తున్నామని తెలిపారు. నెల రోజులుగా ముందస్తు చర్యలు తీసుకొని రిజర్వాయర్లు నింపడం వల్లే నీటి విడుదల సాధ్యమైందని, ప్రస్తుత కరువు పరిస్థితుల్లో ఉమ్మడి జిల్లాకు దేవాదుల పెద్ద దిక్కుగా మారిందని పేర్కొన్నారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల జరుగుతుందని, రైతులందరూ బాధ్యతగా నీటిని సద్వినియోగం చేసుకొని పంటలను కాపాడుకోవాలని, వాతావరణ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. దేవాదుల ద్వారా రఘు?థపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీరు అందుతుందని వెల్లడించారు.

**నియోజకవర్గంలో భారీ అభివృద్ధి:**
రఘునాథపల్లి మండల కేంద్రంలో త్వరలోనే రూ.100 కోట్లతో 220 కేవీ సబ్ స్టేషన్ మంజూరు కాబోతుందని కడియం శ్రీహరి తెలిపారు.
ఎమ్మెల్యే అయిన ఈ రెండున్నర ఏళ్లలో నియోజకవర్గంలో రూ.500 కోట్లతో అన్ని రకాల రోడ్ల అభివృద్ధి జరిగిందని, దీనికి సంబంధించిన వివరాలన్నీ ప్రజల ముందుంచుతున్నామని చెప్పారు.
?నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏదో ఒక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.

**బీఆర్ఎస్, బీజేపీలపై విమర్శలు:**
ప్రజల గురించి, అభివృద్ధి గురించి పట్టించుకోకుండా చిల్లర పనులతో చెడ్డ పేరు తెచ్చిన వారు చాలా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం కక్కుతున్నాయని, సోషల్ మీడియా ద్వారా డబ్బులు ఇచ్చి అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని ఆరోపించారు. వాస్తవాలు ప్రజల దృష్టికి రావాలి కానీ తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కేటీఆర్, హరీశ్ రావులకు ఏదో జబ్బు ఉన్నట్లుందని, ప్రతి రోజు మీడియాలో కనిపించకుండా ఉండలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర ఏళ్లలో ఒక్క చుక్క నీరు కూడా కాళేశ్వరం నుండి ఎత్తిపోరలేదని, కాళేశ్వరం వాడుకోకుండానే దేశంలో అత్యధిక వరి ధాన్యం దిగుబడి సాధించామని తెలిపారు. మేడిగడ్డ కుంగిపోయిన రోజు బీఆర్ఎస్సే అధికారంలో ఉందని, చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆనాడు కేసీఆర్ బేసిన్ లు లేవు.. బేషజాలు లేవు అన్నారని, ఈ రోజు గోదావరి, కృష్ణా జలాలపై హక్కులు కోల్పోతున్నామంటున్నారని, ప్రజల దృష్టి మళ్లడానికే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

# అధికారులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




**వరంగల్ / పవర్ దినపత్రిక:**
అధికారులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఉన్న సమస్యలపై వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో, అధికారులతో, కాలనీల ప్రెసిడెంట్లతో మున్సిపాలిటీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు.

# వరంగల్ పోలీస్ అసోసియేషన్ ఆఫీస్ సెక్రటరీ గా ఘన విజయం సాధించిన దామెర ఎస్సై వీరభద్ర రావు



**వరంగల్ / పవర్ దినపత్రిక:**
వరంగల్ పోలీస్ అసోసియేషన్ ఆఫీస్ ఎన్నికల్లో దామెర ఎస్సై శ్రీ వీరభద్ర రావు సెక్రటరీ పదవికి పోటీ చేసి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఆయన విజయం సాధించడం పట్ల పోలీస్ శాఖలో మరియు స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.పోలీస్ సిబ్బంది తమపై ఉంచిన నమ్మకానికి ఈ ఘన విజయం నిదర్శనమని శ్రేయోభిలాషులు అభిప్రాయపడ్డారు. ఎస్సై వీరభద్ర రావు నాయకత్వంలో పోలీస్ అసోసియేషన్ మరింత బలోపేతం కావాలని, సిబ్బంది సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.పవర్ దినపత్రిక ద్వారా నూతన కార్యదర్శికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలుపుతున్నాము.

# CM Revanth Reddy's Public Meeting in Parkal Should Be Made a Grand Success with Massive Public Participation

## Dr. Perumandla Ramakrishna



**Parkal, August 13:** Senior Congress Party leader and Chairman of Ramakrishna Charitable Trust Dr. Perumandla Ramakrishna called upon Congress leaders, workers, beneficiaries of government welfare schemes, and the people of Parkal constituency to make the grand public meeting of Telangana Chief Minister Sri A. Revanth Reddy, scheduled to be held in Parkal on August 16, a historic success with massive public participation.Dr. Ramakrishna said that the Congress government under the leadership of Chief Minister Revanth Reddy is giving high priority to the development of Parkal constituency. Several development initiatives, including hospitals, colleges, schools, internal roads and Indiramma houses, are being taken forward for the benefit of the people.He appreciated the leadership of Parkal MLA Sri Revuri Prakash Reddy, stating that he is working actively for the development of the constituency and standing firmly with the people whenever they face difficulties.He further said that the Congress government has introduced several welfare programmes benefiting poor and middle-class families across Telangana, including fine rice distribution, Indiramma houses, new ration cards, free bus travel for women, free electricity under Gruha Jyothi, and interest-free loans for women's self-help groups."Every beneficiary who has received the benefits of these schemes, along with Congress Party workers, leaders, youth, women, farmers, workers and the people of Parkal constituency, should participate in large numbers and demonstrate their strong support for Chief Minister Revanth Reddy," Dr. Ramakrishna said.He emphasized that the Parkal meeting should not merely be a political gathering but should become a powerful demonstration of public support for the development and welfare programmes being implemented by the Congress government."Let us make the Parkal meeting historic with massive public participation and show the strength of the Congress Party on the soil of Parkal. Every Congress worker and every beneficiary should take responsibility for making this meeting a grand success," Dr. Perumandla Ramakrishna appealed.






# ఎరుపెక్కిన అందం

## రకుల్ ఫొటోషూట్ వైరల్! ఫిదా అవుతున్న ఫ్యాన్స్!

హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియాలో మరోసారి సందడి చేశారు. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోషూట్ పిక్స్ వైరల్‌గా మారాయి. ముదురు ఎరుపు రంగు అవుట్‌ఫిట్‌లో రకుల్ స్టైలిష్‌గా మెరిశారు. ప్రముఖ డిజైనర్ నీతూ రోహ్రా రూపొందించిన ఈ దుస్తులను స్వరోవ్‌స్కీ క్రిస్టల్స్‌తో ప్రత్యేకంగా అలంకరించారు. షోల్డర్‌లెస్ కాలమ్ ఫ్రాక్, స్వీట్‌హార్ట్ నెక్‌లైన్, షీర్ మెష్ డిజైన్‌తో పాటు నడుముకు మ్యాచింగ్ బెల్ట్, బో డిజైన్ ఈ లుక్‌కు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. ఫిష్‌కట్ తరహా డ్రెస్‌తో రకుల్ ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఆకట్టుకున్నాయి.ఫొటోలు షేర్ చేసిన కొద్దిసేపటికే వైరల్ కాగా.. నెటిజన్లు రకుల్ లుక్‌ను ప్రశంసిస్తున్నారు. సినిమాలతో పాటు ఫ్యాషన్‌లోనూ తనదైన స్టైల్‌తో రకుల్ మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చారు.హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియాలో మరోసారి సందడి చేశారు. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోషూట్ పిక్స్ వైరల్‌గా మారాయి. ముదురు ఎరుపు రంగు అవుట్‌ఫిట్‌లో రకుల్ స్టైలిష్‌గా మెరిశారు. ప్రముఖ డిజైనర్ నీతూ రోహ్రా రూపొందించిన ఈ దుస్తులను స్వరోవ్‌స్కీ క్రిస్టల్స్‌తో ప్రత్యేకంగా అలంకరించారు. షోల్డర్‌లెస్ కాలమ్ ఫ్రాక్, స్వీట్‌హార్ట్ నెక్‌లైన్, షీర్ మెష్ డిజైన్‌తో పాటు నడుముకు మ్యాచింగ్ బెల్ట్, బో డిజైన్ ఈ లుక్‌కు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. ఫిష్‌కట్ తరహా డ్రెస్‌తో రకుల్ ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఆకట్టుకున్నాయి.ఫొటోలు షేర్ చేసిన కొద్దిసేపటికే వైరల్ కాగా.. నెటిజన్లు రకుల్ లుక్‌ను ప్రశంసిస్తున్నారు. సినిమాలతో పాటు ఫ్యాషన్‌లోనూ తనదైన స్టైల్‌తో రకుల్ మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చారు.



# టామ్ క్రూజ్‌పై క్రష్

## మనసులో మాట చెప్పిన మల్లికా షెరావత్!

బాలీవుడ్ నటి మల్లికా షెరావత్ చేసిన తాజా వ్యాఖ్యలు సినీ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. హాలీవుడ్ స్టార్ టామ్ క్రూజ్‌కు తనపై ప్రత్యేకమైన క్రష్ ఉందంటూ ఆమె సరదాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.'ది ట్రైటర్స్ సీజన్ 2' ప్రమోషన్స్‌లో భాగంగా మల్లికా తన హాలీవుడ్ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఓ అంతర్జాతీయ వేదికపై టామ్ క్రూజ్‌ను కలిసిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ.. ఆయన తనతో వ్యవహరించిన తీరును సరదాగా వివరించారు. టామ్ క్రూజ్‌కు తనపై క్రష్ ఉందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు అక్కడ నవ్వులు పూయించాయి.మల్లికా వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు సరదాగా తీసుకుంటుండగా.. మరికొందరు టామ్ క్రూజ్‌తో ఆమెకు ఎదురైన అనుభవంపై చర్చిస్తున్నారు. దీంతో 'ది ట్రైటర్స్ సీజన్ 2'పై కూడా మరింత ఆసక్తి పెరిగింది.



# ప్రకృతి ఒడిలో ప్రగ్యా యోగా..

## ఫిట్నెస్‌పై ఫోకస్

సినీ తారల ఫిట్‌నెస్‌లో యోగా, జిమ్ వర్కౌట్స్ కీలక పాత్ర పోషిస్తుంటాయి. తాజాగా హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ యోగా ఫొటోలతో సోషల్ మీడియాలో సందడి చేసింది. పచ్చని కొండలు, మంచు వాతావరణం మధ్య యోగాసనాలు వేస్తూ ప్రకృతితో మమేకమైన ఆమె ఫొటోలు వైరల్‌గా మారాయి. ఫిట్‌నెస్‌తోపాటు మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇస్తున్న ప్రగ్యాపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.మోడలింగ్ నుంచి సినిమాల్లోకి..మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించిన ప్రగ్యా జైస్వాల్.. పుణేలోని సింబయాసిస్ లా స్కూల్‌లో చదువుకుంది. విద్యాభ్యాసం సమయంలోనే మోడలింగ్‌లోకి అడుగుపెట్టి పలు అందాల పోటీల్లో పాల్గొంది. అనంతరం సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి తెలుగు చిత్ర పరిశ్రమలో నటిగా గుర్తింపు తెచ్చుకుంది. తాజా యోగా ఫొటోలతో మరోసారి సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది.

## బిగ్‌బాస్ 10

# అసలు ఆటకు అగ్నిపరీక్ష!

**ఆగస్టు 15 నుంచి 'అగ్నిపరీక్ష' సీజన్ 2**

- 70 మంది నుంచి టాప్ 15..
- చివరికి ఐదారు మందికే బిగ్‌బాస్ హౌస్‌లో చాన్స్!
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన కంటెస్టెంట్ల జాబితా

**తెలుగు బుల్లితెరపై అత్యంత ప్రజాదరణ పొందిన రియాలిటీ షో 'బిగ్‌బాస్'కు ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ప్రతి సీజన్ ప్రారంభానికి ముందే హౌస్‌లోకి ఎవరు అడుగుపెట్టబోతున్నారు? వైల్డ్‌కార్డ్ ఎంట్రీలు ఎవరికి దక్కనున్నాయి? అంటూ అభిమానుల్లో ఆసక్తి నెలకొంటుంది. త్వరలో ప్రారంభం కానున్న బిగ్‌బాస్ సీజన్ 10 కోసం నిర్వాహకులు ఇప్పటికే ఏర్పాట్లను ముమ్మరం చేశారు. అయితే ప్రధాన షో ప్రారంభానికి ముందే ప్రేక్షకులకు వినోదం పంచేందుకు 'అగ్నిపరీక్ష' సీజన్ 2 సిద్ధమవుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ కార్యక్రమం ప్రసారం కానుండటంతో కంటెస్టెంట్ల ఎంపికపై అప్పుడే ఆసక్తి మొదలైంది.**

### 70 మంది నుంచి టాప్ 15

ఈసారి కామన్ పీపుల్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ కంటెస్టెంట్లను ఎంపికచేసినట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా వచ్చిన వేలాది దరఖాస్తుల్లో నుంచి తొలుత సుమారు 70 మందిని షార్ట్‌లిస్ట్ చేసినట్లు సమాచారం. వారికి వివిధ రకాల టాస్కులు, ఇంటర్వ్యూలు నిర్వహించి తుది ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ 70 మంది'అగ్ని వారియర్స్'నుంచి టాప్ 15 మందిని ముగ్గురు జడ్జీలు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ 15 మందిలో చివరకు కేవలం ఐదారు మందికి మాత్రమే బిగ్‌బాస్ హౌస్‌లోకి ప్రవేశించే అవకాశం దక్కనుందని సమాచారం. అంటే అసలు బిగ్‌బాస్ గేమ్ ప్రారంభానికి ముందే కంటెస్టెంట్లకు 'అగ్నిపరీక్ష' రూపంలో అసలైన పరీక్ష మొదలైందన్నమాట.

### జడ్జీలుగా బిందు మాధవి, నవదీప్, అభిజీత్

'అగ్నిపరీక్ష' కార్యక్రమానికి జ్యూరీ ప్యానెల్ కూడా ఆసక్తికరంగా ఉంది. గతంలో బిగ్‌బాస్ షోలో విజేతలుగా నిలిచిన బిందు మాధవి, నవదీప్, అభిజీత్ జడ్జీలుగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. కంటెస్టెంట్ల ప్రతిభను నిశితంగా పరిశీలిస్తూ.. టాస్కుల్లో వారి పనితీరు, వ్యక్తిత్వం, సమయస్ఫూర్తి వంటి అంశాలను అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రముఖ యాంకర్ శ్రీముఖి తన ఎనర్జిటిక్ హోస్టింగ్‌తో షోకు మరింత జోష్ తీసుకురానుంది. తాజాగా విడుదలైన ప్రోమోలో జడ్జీలు కొందరు కంటెస్టెంట్లతో సరదాగా మాట్లాడుతూనే.. తప్పులు చేసిన చోట ఘాటుగా స్పందించడం ఆసక్తిని పెంచుతోంది.

### లీకులుగా చక్కర్లు కొడుతున్న టాప్ 15 పేర్లు

బిగ్‌బాస్ షోకు లీకులు కొత్తేమీ కాదు. 'అగ్ని పరీక్ష' ప్రసారం ప్రారంభం కాకముందే టాప్ 15 మంది కంటెస్టెంట్ల పేర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాజకుమారి దయానా, ఆర్జే చరణ్, షాలిని పటేల్, మిథిలేష్, అమన్, శ్రష్టి వ్యాకర్ని, హేమంత్, భాగీ తుళ్లూరి, నవరసాలు ఆర్కే, దీపక్, యాంకర్ ప్రియా, రోహిత్, సింగర్ ఝాన్సీ, మిస్ అపూర్వ, గాయత్రి తదితరుల పేర్లు ఈ జాబితాలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ పేర్లపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఆగస్టు 15 నుంచి 'అగ్నిపరీక్ష' ఎపిసోడ్లు ప్రసారం కానుండటంతో.. అసలు టాప్ 15లో ఎవరు ఉన్నారు? వారిలో బిగ్‌బాస్ హౌస్‌లోకి అడుగుపెట్టే అదృష్టం ఎవరికి దక్కుతుంది? అన్నది త్వరలోనే తేలనుంది. బిగ్‌బాస్ సీజన్ 10కు ముందు 'అగ్నిపరీక్ష' సీజన్ 2తోనే అసలు ఆట మొదలుకానుండటంతో ఈసారి కామన్ పీపుల్ ఎంట్రీపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.




